# ఆంధ్ర భాషలోని అన్ని అక్షరాలూ సుస్వరాక్షరాలే!

## సుస్వర తెలుగు అక్షరానికి కస్తూరి తిలకం దిద్దినవారు వాగ్గేయకారులే!

సామవేదసారం ఉప్పొంగంగా వచ్చినది సంగీతం. ఆ సామగాన జనితానికి గాంధర్వంగా గణుతి కన్నది సంగీత శాస్త్రం. అది సప్తస్వరాల నిధీ పెన్నిధీ అయిన ఆంధ్ర భాషకు మకుటం.

మనం ఆంధ్ర భాష అన్నా, తెలుగు భాష అన్నా, త్రిలిఙ్గ భాష అన్నప్పటికినీ, సామగానజనితా గణితానికి ఊపిరి పోసిన తెలుగులోని సప్త అక్షరాలు 'స' 'రి' 'గ' 'మ' 'ప' 'ద' 'ని' 'స' లే! అవే సప్తస్వరాల ప్రాతిపదికలు. 'స' 'రి' 'గ' 'మ' 'ప' 'ద' 'ని' 'స' – 'స' 'ని' 'ద' 'ప' 'మ' 'గ' 'రి' 'స' సున్నితమైన ఆరోహణ అవరోహణ స్థాయికి హెచ్చుతగ్గుల స్వరస్థాయికి 'హాయ్' హాయ్ అనే ఆహ్లాద స్థితిని కలిగిస్తున్నాయనగ – ఋగ్వేద జనితమైన తెలుగు అక్షరాలకే స్వాధీనమయింది. అలనాటి తెలుగు వాగ్గేయకారులు భగవత్ చింతన, భగవదారాధనలకే ప్రాముఖ్యమిచ్చారు. కృతితో ప్రకృతిని సంధించి స్వరరచన చేసారు, తదనుగుణమైన అక్షరాలను తీసుకున్నారు. పరమ పురుషుడైన మహేశ్వర సంకల్పం సంగీతమనీ, అయ్యది సామ వేద జనితమనీ, అలా పరమ పురుషుణ్ణుంచి వచ్చిన సంగీతాన్ని మరల పరమ పురుషునికే అంకితపరచాలనే ఉద్దేశంతో కీర్తనలను సంకీర్తనలుగా చేసి భగవంతుణ్ణి స్తుతిస్తూ జీవితాన్ని సార్థకం చేసుకుంటూ, సంకీర్తనా సాహిత్యానికి స్థిరత్వం కూర్చడంతో తెలుగు భాషను సర్వే సర్వత్రా తరగని సంపదగా స్థిరత్వం కూర్చినందులకు వాగ్గేయకారులకు తొలి కృతజ్ఞతలను తెలియచేయాలి. గంధపు చెట్టు కొమ్మకు వేటు వేసిన గొడ్డలికి సహితమూ సుగంధం సమర్పిస్తుందన్న సత్యం సంప్రదాయపాటలకు సొంపులు గూర్చింది. మానవత్వపు పునాదుల్లోని అజ్ఞాన తిమిరాలను వెలికితీసి, సన్మార్గపథమున నడిపించగల సుజ్ఞానం సంగీతానికే ఉన్నది. కొన్ని కొన్ని రుగ్మతల్ని నివారింపచేయగల శక్తి సంగీత స్వర సంపుటిలో ఉందని వైద్యులు కూడా ఋజువు చేసారు. సంగీతరాగంతో హర్షమే కాదు వర్షం కురిపించగల శక్తి ఉన్నది. తాపసులకు సహితమూ దుర్లభమైన భగవత్కరుణను సం(గీతం) కీర్తనం ద్వారా పొందే అద్భుతశక్తి 'ఒక్క సంగీతానికే' ఉన్నది. ఆ సంగీతం తెలుగు అక్షఱ లఘు గురు శక్తుల ద్వారా మన వాగ్గేయకారులు సాధించి, ఋజూపరిచారు. వెన్నెల్లో ఆరబెట్టే కార్తీక పున్నమి రాత్రి కూడా సంగీతం ప్రసాదించే ఆనందాన్ని, ఆహ్లాదాన్ని యివ్వలేదు.

'మూలాధారజ నాద మెరుగులు ముదమగు మోక్షమురా' అన్నారు త్యాగరాజులవారు. అది ఆయన అనుభవించి చెప్పిన సత్యం. ఏడ్చే బిడ్డను ఊరడిస్తూ లాలిస్తూ మాటలు చెబితే ఊరడిల్లడు. 'జో అచ్యుతానంద జోజో ముకుందా, లాలి పరమానంద రామ గోవిందా' అని పాడాలి. లేదా 'రామాలాలీ, మేఘశ్యామా లాలీ' యని పాడాలి. అత్తవారింటికి కూతుర్ని పంపేటప్పుడు పొరలు కొచ్చే దుఃఖావేశాన్ని తమాయించుకుంటూ, **పోయి రా మా తల్లి, పోయి రావమ్మా! చెలగి మీ అత్తింట చెలిమిగా ఉండు'** అంటూ నీతిబోధ చేసినప్పుడు కూడా అక్షఱ గుభాళింపు ఎంత సొగసుగా ఉంటుందో వివరించనవసరం లేదు.

అందమైన, అర్థవంతమైన, సుస్సులభావగాహనమైన, అంకిత భావంగల భాషగా ఆంధ్ర భాషను దిద్దినవారు ఆంధ్ర వాగ్గేయకారులే! వారి వాక్రుభావమేమో గాని, అవి జనపథమ్ముల నాడులందు ప్రవేశించి, వారి రక్తనాళాల్లో లీనమై జనపదములు పాడుకొనే జానపద గీతాల్లో కూడా మిళితమై, నిరక్షరాస్యుల్లో సహితమూ భక్తి భావమును పెంపు చేసాయ్. ఉదాహరణకు చూడండి!

**హరి హరీ నారాయణ, ఆదినారాయణుడో**
**కరుణించి మమ్మేలు కమల లోచనుడా!**

– నోటినందు పంచదార గుప్పినట్లు, ఒక్కొక్క అక్షరం జిఃహ్వాకు మాధుర్యమును కూరుస్తూ, లాలాజలము నువ్వి ఖ్ఖూరించి, మనసుకు నిర్మలత్వాన్ని, శరీరానికి ఆరోగ్యాన్ని, ప్రశాంతతను కల్గించే శక్తి తెలుగు అక్షఱముల్లో నిబద్ధీకరింప బడింది.


**ఏదీరా లక్ష్మణ సీతా – పర్ణశాలలో లేదెందు చేత** – రామాయణ వనవాస సీతాపహరణ ఉదంతాన్ని ఎంత చక్కగా చిక్కని మాటలతో – బాధను కూడా వెన్నలా చిలికి చెప్పారో!

**ఓ రామ నీ నామమెంతో రుచిరా**
**ఎంతో రుచి ఎంతో రుచిరా –**
**పాలూ మీగడ కన్నా, పంచదార చిలకలకన్నా**
**ఎంతో రుచిరా – ఏఃవి రుచిరా –**

అన్న రామదాసుగారి సంకీర్తనమును ఎన్నో రీతులుగా, ఎంతో భక్తితో, రసరమ్య భక్త్యావేశంతో పాడుకొనేట్టు చేసినది తెలుగు తన తీపిదనాన్ని తనువుతీరా వాక్రుచ్చినది వాగ్గేయకారులూ, వారి సంకీర్తనా కలం, గళములే సౌరభం విరజిమ్మి పోసాయ్. భువిపై చెట్లూ చేమరాలు, గిరులూ, నదులూ ఉన్నంతకాలం ఆంధ్ర పదగుంభిత సౌరభిత సుగంధాలను వెదజల్లుతూనే ఉంటుంది. దాన్ని తునుమాడాలనే కత్తి కఠారులు కూడా అదే భావంతో భాష గుభాళిస్తుండే, జీవభాష. జవసత్వాలొసగిన వాగ్గేయకార భాష. మన తెలుగు భాష. ●









# సంగీతము వినా వేరేమి సుఖమివ్వగలదయా!
# నీ గుణగానము నీ మృదుపానం అమృతపానము రాధేశ్యామ్!



భక్తిగానములో అంతటి పారవశ్యకత అంతటి మాధుర్యమున్నదని భక్తరఘునాథుడు తెలియచేస్తాడు. అమరగాన ప్రియుడైన ఘంటసాలగారు తెలుగువారి కోసం ఈ భక్తిరస గానమాధుర్య చిత్రాన్ని తీసి చేతులు కాల్చుకున్నారు. పాటలన్నీ అమృతగుళికలు. దివ్యగానకళకి సంబంధము లేని పాటలు, పద్యములు, సుద్దులు, వెల్లాయపదములు, నాటక సరళులు, సినీమా హిట్సు సామాన్య జాతీయ గీతములు, ఏ భాషలోగాని, ఎట్టి సామాన్య సంగీత విధానములలోగాని చెప్పిన చెప్పవచ్చును. కాని, దేవగాన అసమాన మాధుర్యము నిరతిశయానంద మోక్షప్రదత్వము నాశించువారు, ఆంధ్రభాషనుగాని "మార్గవిధాన సంపదను"ను గాని త్రోసిబుచ్చుజూచుట ముఖముపై కోపముతో ముక్కుగోసికొన్నట్లెయగును. అట్టి ఉన్మాదస్థితిలో బడకుండ, కాపాడుటకును, ఆంధ్ర తమిళ ఐకమత్యము స్థిరపరచుటకును దివ్యగాన కళామిళిత భగవద్భక్తి ప్రబోధ గానమును ప్రసాదించుటకును వచ్చినవారే శ్రీత్యాగరాజ దివ్యావతారమూర్తి.

## పరమ భాగవత సంబంధ సంస్కారము

శ్రీ త్యాగరాజు వారి జీవిత సంస్కార విషయములన్నింటియందును శ్రీ భద్రాచలరామదాసు శ్రీ పోతనల దివ్య ప్రభావ కళలతో వెలుగుచున్న వ్యక్తి. శ్రీరామభక్తిలో శ్రీరామదాసును మించిన పరమ "ధీరుడు" మరియెవ్వరును లేరు. ఆంధ్రుడయ్యు తురుష్కరాజ్యములో పుట్టి పెరిగి పరమభక్తుడై, శ్రీభద్రాచలమున నెలకొని యున్న శ్రీ సీతారామచంద్రుల కైంకర్యములకు లక్షలు వెచ్చించి, తురుష్క ప్రభువు పెట్టిన బాధలకు ప్రహ్లాదునివలె లోనై, శ్రీరాముని పాదపద్మములను విడువని ధీరుడై, శ్రీభద్రాచల / సీతారామచంద్రుల కృపకు పాత్రుడై, తురుష్క ప్రభువు కూడ భక్తితో తనను విముక్తి చేసి గౌరవించునట్లు మాత్రమే కాక, శ్రీభద్రాచల శ్రీ సీతారామచంద్రుల సేవలకు ఆయనయే ధర్మకర్తయై, శ్రీభద్రాచల దివ్యాలయ దివ్యదేశ సంస్థానమును భూలోక వైకుంఠముగ, ప్రఖ్యాతిగల కైంకర్యము జేయునట్లు చేసిన పరమభక్తాగ్రేసరుడు శ్రీ రామదాసు. ఆంధ్రుల పవిత్ర సంస్కార భాగ్యఘనీభూత విగ్రహమే శ్రీభద్రాచల రామదాసు.

తెలుగువాడు అదృష్టవంతుడు, తొలి వాగ్గేయకారులు త్యాగరాజు, రామదాసు. రామభక్తి గానామృతంతో దేశాన్ని పునీతం చేసారు. అలాటి వాగ్గేయకారులు తెలుగు సీమలో పుట్టలేదు, పుట్టలేదంటే తెలుగు వారికది శాపమే! శాపపాపంగానే తెలుగు సినిమా పాటలు మరింత పాపపంకీల లోతులకు దింపుతున్నాయ్.

శ్రీ త్యాగరాజు, ఆయనను గురించి, భక్తితో

**కII కలియుగమున వరభద్రా**
**చలముననెలకొన్న రామచంద్రుని పదభ**
**క్తులకెల్లి వరుడనందగి**
**వెలసిన శ్రీరామదాసు వానుతింతుమదిన్ II**

అని, ప్రహ్లాద భక్త విజయములో స్తుతియొనర్చెను.

మరియు, (దేవగాంధారి – ఆది) క్షీరసాగరశయన! .... (కృతిలో)

"ధీరుడౌ" రామదాసుని బంధము దీర్చినది విన్నానురా అని శ్రీరామదాసు చరిత్ర పరమాద్భుత రహస్యమును సన్నుతిజేసి తెల్పియున్నాడు. "ధీర" శబ్దము వేదప్రయోగము. "ధీరుడననెవ్వడు?

శ్రుతులు: **"ననిత్యం, విభుం, సర్వగతం, సుసూక్ష్మం తదవ్యయమ్**
**యద్భూతయోనిం, పరిపశ్యన్తి ధృరాః" (ముం:ఉ)**

ప్రథమఖండము, 6వ మంత్రము

అని ఎట్టివాడు "ధీరుడో" తెల్పియున్నది. అట్టి "ధీరుడు" శ్రీరామదాసు మరియు "(కీరవాణి – ఆది) కలిగియుంటే గదా కల్గును?..." (కృతిలో)

**భాగవతాగ్రేసరులగు నారద,**
**ప్రహ్లాద, పరాశర, రామదాసులు,**
**బాగుగ శ్రీరఘురాముని పదముల**
**భక్తిజేసిన రీతి – త్యాగఱాజునికి పుడు II కII**
**అని చెప్పుటలో తనకు శ్రీరామదాసుని పైగల భక్తిని వ్యక్తపరచును.**
**"(తోడి–రూపకము) బృందావనలోల!... (కృతిలో)**

## రామదాసదాస త్యాగరాజానుతచరిత్ర

అని, తనను శ్రీభద్రాచల రామదాసు, దాసునిగ, శ్రీత్యాగరాజావతామూర్తి స్వయముగా తెల్పుకొనియున్నాడు. 'రామదాసు' నామము బెట్టుకొనిన వారితరులు కొందరుగలరు. వారు రామభక్తి కలవారైనను కావచ్చును. కాని, అపార, అనన్య, అసమాన ధైర్య సాహసయుత శ్రీరామభక్తిలో, శ్రీహనుమంతుడు తప్ప శ్రీభద్రాచల రామదాసునకు సమానులుగాను, అధికులుకాని ఎవ్వరును లేరు. ఆయన రచించిన కీర్తనలు, ఆంధ్రలోకమునందు సమాన ప్రఖ్యాతి గల్గియున్నవి. ఆయన మొదటి పేరు గోపన్న. ఆయనకు "రామదాసు" అను సార్థక జగద్విఖ్యాత సత్యనామము, సాక్షాత్ శ్రీరామచంద్రమూర్తి ప్రసాదించినదేయైయున్నది. శ్రీ త్యాగరాజు తెల్పినటుల,

**"ధీరుడౌ రామదాసుని బంధముదీర్చి", స్వయముగ,**
**"రామలక్ష్మణులు గోపనభక్తికి రయమున మెచ్చిరి వేగ,**
**ప్రేమను, "రామదాసా" యనుచును పేరిడి పిలిచిరి బాగాII**